




# ఆహారం, ఆరోగ్యం, విద్యపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి

-99 రోజుల ప్రణాళికలో భాగంగా హెల్త్ క్యాంప్ నిర్వహణ-మెస్ నాణ్యతపై కఠిన సూచనలు

-ఉచిత వైద్య పరీక్షలతో విద్యార్థినుల ఆరోగ్య సంరక్షణ-216 మంది విద్యార్థినులకు హెల్త్ చెకప్



వెల్దుర్తి ప్రజాజ్యోతి మార్చి 25:
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆకస్మికంగా సందర్శించి పలు అంశాలను పరిశీలించారు.పాఠశాలలో మెస్ నిర్వహణ, అల్పాహారం నాణ్యత,

మిగతా 5లో...

# చి'వరి'కి.. తెగుళ్ల దిగులు..





మెదక్, మార్చి 25 :
అన్నదాతలకు పంట చేతికొచ్చే సమయంలో వరి పంటను వెంటాడుతున్న తెగుళ్లు దిగాలుపరుస్తోంది. మరోవైపు అకాల వర్షాలు గుబులు పుట్టిస్తున్నాయి. ఎండలు ముదురుతుండడంతో బోరుబావుల్లో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. జిల్లా రైతులపై ముప్పేట దాడిలాగా మారడంతో సాగు చేసిన వరి పంట చేతికి వస్తుందో రాదోననే ఆందోళనకు గురవుతున్నారు. సాధారణంగా వరిలో కాండం తొలుచు పురుగు, మొగి పురుగు, అగ్గి తెగులు వంటి వాటిపై రైతులకు అవగాహన ఉంది. జిల్లాలో ఇప్పటికే తంగళ్ళపల్లి, వేములవాడ రూరల్, బోయిన్‌పల్లి, చందుర్తి, వీర్నపల్లి, ఇల్లంతకుంట, ఎల్లారెడ్డిపేట మండలాల్లో అగ్గి తెగులు రావడంతో రైతులు మందులు పిచికారీ చేయడంతో తగ్గుముఖం పట్టింది. కానీ గతంలో ఎన్నడూ లేనివిధంగా వారికి నూతన తెగుళ్లు కూడా వస్తున్నాయి. ఇల్లంతకుంటలో సల్ఫైడ్ ఇంజురీ అని తెగులు కూడా వచ్చింది. వ్యవ సాయ అధికారులు రైతులకు నిరంతరం సూచనలు చేస్తూ వంటను కాపాడుకునే దిశగా అప్రమత్తం చేస్తున్నారు.

# రైతుల సందేహాలకు అధికారుల సమాధానాలు

## మల్కాపూర్‌లో భూసర్వే అవగాహన సదస్సుల





తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చ్ 25ః
తూప్రాన్ మండలం మల్కాపూర్ గ్రామంలో భూభారతి భూముల రీసర్వే నేపథ్యంలో గ్రామసభలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, జిల్లా సర్వేయర్ కిషన్ ఆధ్వర్యంలో జరిగింది. భూసర్వే ప్రక్రియ, భూముల కొలతలు, రికార్డుల సరిదిద్దడం వంటి అంశాలపై రైతులకు స్పష్టమైన వివరణ అందించారు.రైతులు ఎదుర్కొంటున్న అనేక సందేహాలకు అధికారులు సమాధానాలు ఇచ్చి, సరైన సూచనలు అందించారు. భూముల పరిరక్షణ, రికార్డుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలోఆర్టీవో జయచంద్రారెడ్డి, ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి, మండల రెవెన్యూ సిబ్బంది, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు

# దంతన్ పల్లి గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన



శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 25:
శివ్వంపేట మండలం దంతాన్ పల్లి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు మరో ముందడుగు పడింది.గ్రామంలో సీసీ (కాంక్రీట్) రోడ్ల నిర్మాణానికి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి శంకుస్థాపన చేసి పనులను ఘనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.దంతాన్పల్లి గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సీసీ రోడ్ల నిర్మాణంతో రాకపోకలు..

మిగతా 2లో...

# గిరిజన నాయకుల ముందస్తు అరెస్ట్

**అల్లాదుర్గం మార్చి 25 (ప్రజాజ్యోతి):** అల్లాదుర్గం..గిరిజనుల ఆరాధ్య దైవం.. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహం ను హైదరాబాద్ లోనే ఏర్పాటు చెయ్యాలని కోరుతూ చలో హైదరాబాద్ తరలిన గిరిజన నాయకులను బుధవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.లంబాడి సంఘాలు, గిరిజన సంక్షేమ సంఘం ఁ విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి నేపథ్యంలో బంజారా బేరి సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు దేవసోత్ మోహన్ రాథోడ్ ,వి. గోపాల్ లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్ ప్రాంతంలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అరెస్టులు చేయడం అన్యాయమని ఈ చర్యపై వివిధ గిరిజన సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు తమప్రజాస్వామ్య హక్కులను అణగదొక్కడమేనని విమర్శించారు.




అక్రమ అరెస్టు లతో ఉద్యమాన్ని ఆపలేరని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేసారు.

# దంతన్ పల్లి గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన

### - కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఆవుల రాజిరెడ్డి

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 25:** శివ్వంపేట మండలం దంతాన్ పల్లి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు మరో ముందడుగు పడింది.గ్రామంలో సీసీ (కాంక్రీట్) రోడ్ల నిర్మాణానికి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి శంకుస్థాపన చేసి పనులను ఘనంగా ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.దంతాన్పల్లి గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సీసీ రోడ్ల నిర్మాణంతో రాకపోకలు సులభమవుతాయని,ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు గణనీయంగా తగ్గుతాయని పేర్కొన్నారు.అలాగే,ఈ రోడ్ల నిర్మాణం వల్ల గ్రామంలో పరిశుభ్రత మెరుగుపడటమే కాకుండా ప్రజల జీవన ప్రమాణాలు కూడా పెరుగుతాయని అన్నారు.గ్రామాభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం కావాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని, దంతాన్ పల్లి ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గజేంద్రుల మమత నర్సింలు,శివ్వంపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్నాయకులుపిఎసిఎస్మాజీచైర్మన్వెంకట్రాంరెడ్డి,పులిమామిడి నవీన్ గుప్తా,లక్ష్మీకాంతం,కొంతన్ పల్లి సర్పంచ్ విజయ,గుండ్లపల్లి సర్పంచ్ మమత నర్సింలు,దంతాన్ పల్లి ఉప సర్పంచ్.నిమ్మలరవి,వార్డ్మెంబర్లుసిద్దిరాములు,రమేష్,యాదమ్మ, సంపత్ రావు,వేణు,గ్రామస్తులు గజేంద్రుల శ్రీనివాస్,గొల్ల గోపాల్,నరేష్,కాంగ్రెస్పార్టీనాయకులు,యువకులు,గ్రామస్తులుపెద్దసంఖ్యలోపాల్గొన్నారు.గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభమైనందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



# దంతాన్ పల్లిలో సమస్యల పరిష్కారానికి ఆవుల రాజిరెడ్డికి వినతి పత్రం అందజేత

### -- సర్పంచ్ గజేంద్రుడు మమత నర్సింలు

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 25:** శివ్వంపేట మండలం దంతాన్ పల్లి గ్రామంలో నెలకొన్న పలు మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారం కోసం నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి కి గ్రామ సర్పంచ్ గజేంద్రుల మమత నర్సింలు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ గజేంద్రుల మమత నర్సింలు విలేకరులతో మాట్లాడుతూ, గ్రామ ప్రజలు దీర్ఘకాలంగా తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో తాగునీటి కొరత మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని, అందుకుగాను తక్షణ చర్యలు తీసుకుని శుద్ధమైన తాగునీటి సరఫరా కల్పించాలని కోరారు.అలాగే గ్రామంలో అండర్గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల మురుగు నీరు వీధుల్లోనే చేరి, దుర్వాసనతో పాటు దోమల పెరుగుదలకు కారణమవుతోందని చెప్పారు.దీనివల్ల ప్రజలు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని, కాబట్టి సమగ్ర డ్రైనేజీ వ్యవస్థను త్వరితగతిన ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.ఇక గ్రామంలోని అంతర్గత రహదారులు కూడా దెబ్బతిన్నాయని,వర్షాకాలంలో మట్టి రహదారులు బురదమయంగా మారి ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.వీటిని సి.సి రోడ్లుగా అభివృద్ధి కి నిధులు ఇవ్వాలని కోరారు.పల్లె ప్రగతి కార్యక్రమాల ద్వారా గ్రామంలో శుభ్రత,పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని,చెత్త నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయడానికి నిధులు ఇవ్వాలని కోరారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సర్పంచ్ అభ్యర్థించారు.గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆవుల రాజిరెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు.గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం,ప్రజాప్రతినిధులు కలిసి పని చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిమ్మల రవి,వార్డ్ మెంబర్లు సిద్ధిరాములు,కుల్ల రమేష్,యాదమ్మ, సంపత్ రావు,వేణు,గ్రామస్తులు గజేంద్రుడు శ్రీనివాస్,గొల్ల గోపాల్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత ఆరోగ్య శిబిరం

### -ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు పర్వీన్ చోటుమియా

**రేగోడు ప్రజా జ్యోతి మార్చ్ 25:-** సంగారెడ్డి బాలాజీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శ్రీధర్ నేతృత్వంలో రేగోడ్ మండలకేంద్రంలోని భశ్వేశ్వర చౌక్ ఆవరణలో బుధవారం నాడు ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు పర్వీన్ చోటుమియా ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో ఉచిత క్యాంపు నిర్వహించిన యాజమాన్యనికి అభినందించారు. మెరుగైన వైద్య సేవలను అందిస్తూ మన్నలను పొందాలని ఆకాంక్షించారు. డాక్టర్లు వేణుగోపాల్ కార్డియాలజీ, అక్బర్ సయ్యద్ ఎమర్జెన్సీ మెడిసిన్ వారు పలు అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఉచితంగా పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఉచిత క్యాంప్ నిర్వహించిన బాలాజీ హాస్పిటల్ యజమాన్యాన్ని పలువురు అభినందించారు.బిఎంటి, షుగర్, బిపి,వంటి పరీక్షలను ఉచితంగా చేశారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ మల్లికార్జున్, ఏఎంసి డైరెక్టర్ ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు.



# షిరిడి సాయి మందిరంలో శ్రీరామనవమి ఉత్సవాలు

### -గురు పీఠం ఫౌండర్,చైర్మన్ జిన్నారం శివకుమార్ గౌడ్

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 25:** శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలో వెలసిన శ్రీ గురు పీఠం,సాయిబాబా మందిరం ఫౌండర్ చైర్మన్ జిన్నారం శివకుమార్ గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ గూడూరులో గల శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు, షిరిడి సాయిబాబా మందిరంలో శ్రీరామనవమి ఉత్సవాలు నిర్వహించడం కొత్తవి కాదు అని,శ్రీరామనవమి సందర్భంగా శ్రీరామచంద్రుని జన్మదినోత్సవాన్ని షిరిడి సాయి మందిరంలో ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది.ఈ ఉత్సవాన్ని మొదటిసారిగా 1911 సంవత్సరంలో షిరిడిలో నిర్వహించారు. ఈ ఉత్సవం జరపాలనే సంకల్పం గ్రామస్తులలో కలిగింది.ప్రసిద్ధ భక్తుడు కృష్ణ జగదీశ్వర్ భీష్మకు ఈ ఆలోచన మొదట వచ్చింది. గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం శ్రీరాముని జన్మదినోత్సవాన్ని జరపాలని ఆయన భావించారు. అప్పటివరకు షిరిడిలో ఉర్సు ఉత్సవం మాత్రమే జరుగుతుండగా,అదే రోజున శ్రీరామనవమి కూడా జరపాలనే ఆలోచన ముందుకు వచ్చింది.భీష్మ తన ఆలోచనను కాకా మహాజనికి తెలియజేయగా,ఆయనకు కూడా ఆ ఆలోచన నచ్చింది.అయితే సాయిబాబా అనుమతి అవసరమని భావించి ఇద్దరూ ద్వారకామాయికి వెళ్లి బాబాను సంప్రదించారు.భక్తుల కోరికను విన్న సాయిబాబా సంతోషంగా అంగీకరించడంతో అప్పటి నుండి ప్రతి సంవత్సరం శ్రీరామనవమి ఉత్సవాలు నిరంతరాయంగా జరుగుతున్నాయి.ఈ ఉత్సవాలలో భాగంగా రెండు పతాకాలను ఊరేగింపుగా తీసుకువెళ్లడం ప్రత్యేక సంప్రదాయం. ఒకటి నానాసాహెబ్ నిమోన్కర్ది,మరొకటి దాము అన్నది. బాబా ఆశీస్సులతో దాము అన్నకు సంతానం కలగడంతో ఆ ఆనందాన్ని గుర్తుగా ప్రతి సంవత్సరం పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.సద్గురు సాయిబాబా అనుగ్రహం భక్తుల జీవితాల్లో ఆధ్యాత్మిక మార్పును కలిగిస్తుందని భక్తులు విశ్వసిస్తారు. బాబా ఆశీర్వాదంతో భక్తుల మనసులు పవిత్రమవుతాయని చెబుతారు.ఈ ఏడాది శ్రీరామనవమి సందర్భంగా గూడూరు గ్రామం నుండి భక్తులు ఓంకార నినాదాలతో సాయి భజనలతో పతాకాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి, శ్రీ గురు పీఠంలోని సాయి దేవాలయం గోపురంపై ప్రతిష్టించనున్నారు.ఈ పవిత్రమైన పతాక ఆవిష్కరణ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, ఉత్సవాన్ని విజయవంతం చేయాలని శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్టు ఫౌండర్,చైర్మన్ జిన్నారం శివకుమార్ గౌడ్ కోరారు.



# రామాయంపేట నియోజకవర్గం ఏర్పాటుకు మెమోరండం

### నియోజకవర్గ సాధన సమితి నాయకులు తాసిల్దార్ కు వినతి పత్రం




**రామాయంపేట ప్రజా జ్యోతి మార్చి 25:**

రామాయంపేట 1951 నుండి నియోజకవర్గంగా ఏర్పాటయి అనేకమంది ఎమ్మెల్యేలు రామాయంపేట నియోజకవర్గం నుండి ఎన్నికయి ఢిల్లీ వరకు రాజకీయ సమీకరణాలు నిర్వహించారని ముఖ్యమంత్రిని ఆంధ్రప్రదేశ్ కు టంగుటూరి అంజయ్యను అందించిన ఘనత రామాయంపేట దని 40 సంవత్సరాల క్రితం నుండి కూడా రామాయంపేట వ్యాపార వాణిజ్య రాజకీయ ఎంతో అభివృద్ధి చెందిందని అని మెమోరండంలో పేర్కొన్నారు 58 సంవత్సరాలుగా నియోజకవర్గం రామాయంపేట ను నియోజకవర్గం తొలగించడం పట్ల అన్ని రకాల అభివృద్ధి వెనుకబడిందని మెమోరండంలో నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు డీలిమిటేషన్ పార్లమెంట్లో జరుగుతున్న నూతన నియోజకవర్గం నిర్మాణంలో రామాయంపేటకు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని మెమోరండంలో కోరారు దీని కొరకు పోరాటానికి అన్ని మండలాల మేధావులు యువజనులు రాజకీయ నాయకులు కుల సంఘాలు విద్యార్థి నాయకులు పాల్గొనాలని వారు కోరుతూ నియోజకవర్గం ఏర్పాటుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మెమొరండం పంపాలని అందజేశారు.

## నియోజకవర్గ సాధన సమితి సమావేశం

**ప్రజా జ్యోతి రామయంపేట్. మార్చి 25:**

రామాయంపేట నియోజకవర్గ సాధన సమితి సమావేశం రేపు అనగా గురువారం రోజు ఉదయం 11 గంటలకు మెదక్ రోడ్డు గల ప్రగతి రిసార్ట్ యందు సమావేశం నిర్వహించడం జరుగుతుంది ఈ స వ నా వే శా ని కి రామాయంపేట పట్టణ మరియు రామాంపేట మండలం నిజాంపేట మండలం లోని మేధావులందరూ మరియు అన్ని పార్టీల సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డ్ మెంబర్లు మరియు వివిధ పార్టీల నాయకులు అనగా బిజెపి కాంగ్రెస్ టిఆర్ఎస్ ఎమ్మార్పీఎస్ నాయకులు తదితర పార్టీల నాయకులు ఉమ్మడి మండలంలోని బీసీ సంఘం నాయకులు ఉమ్మడి మండలంలోని ఉమ్మడి మండలంలోని పత్రిక విలేకరులు డాక్టర్లు ఇంజనీర్లు రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు ఉమ్మడి మండలంలోని వ్యాపారస్తులు విద్యార్థి సంఘ నాయకులు నాయకులు మరియు రామాయణం పేట పట్టణంలోని వివిధ కుల సంఘాలు విశ్వహిందూ పరిషత్ నాయకులు విద్యార్థి సంఘాలైన ఏబీవీపీ ఎస్ఎఫ్ఐ వివిధ సంఘాలు అందరూ పాల్గొని మన రామాయంపేట ఆత్మగౌరాన్ని నిలపడం కోసం మనం కోల్పోయిన నియోజకవర్గాన్ని సాధించడం కోసం అందరూ కూడా హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి చేస్తా ఉన్నాం ంతా ఉన్నాం.



రామాయంపేట నియోజకవర్గ సాధన సమితి
రామాయంపేట, మెదక్ జిల్లా (తెలంగాణ)

Date: 25/3/2026

శ్రీయుత గౌరవనీయులైన తహసీల్దారు
రామాయంపేట గారికి

విషయము: రామాయంపేట నియోజకవర్గం - పునరుద్ధరణ గురించి.

@@@@

1951లో ఏర్పడిన రామాయంపేట నియోజకవర్గం 2009 వరకు నియోజకవర్గంగా కొనసాగింది. 2009లో డిలిమిటేషన్‌లో రామాయంపేట నియోజకవర్గం కోలుపోవడం జరిగింది. నేడు కేంద్ర ప్రభుత్వం నియోజకవర్గాల పునర్విభజన చేయాలని నిర్ణయం తీసుకున్నందున, గతంలో రామాయంపేట నియోజకవర్గంగా ఉండి డిలిమిటేషన్‌లో కోలుపోయినందున రామాయంపేట తీవ్రంగా నష్టం జరిగింది.

అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న నియోజకవర్గం 58 సంవత్సరాలు సుదీర్ఘంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ టంగుటూరి అంజయ్య గారు ఈ నియోజకవర్గం నుండి ఎన్నికై ముఖ్యమంత్రిగా కొనసాగారు. తదుపరి జరిగిన ఎన్నికలలో శ్రీ ఆర్. శ్రీనివాస్‌రెడ్డి (బి.జె.పి.) గారు మరియు శ్రీ విఠల్‌రెడ్డి (కాంగ్రేస్), శ్రీ వాసుదేవరావు (తెలుగుదేశం), శ్రీమతి యం. పద్మాదేవేందర్‌రెడ్డి (తేరాస), శ్రీ మైనంపల్లి హన్మంతరావు (తెలుగుదేశం) నుండి రామాయంపేట నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించినారు.

ఈ నియోజకవర్గ పరిధిలో ఉమ్మడి మెదక్ జిల్లా నుండి ఉమ్మడి రామాయంపేట, చిన్న శంకరంపేట (అర్), ఉమ్మడి చేగుంట, వెల్దుర్తి, కొల్చారం, మెదక్ మండలంలోని 7 గ్రామాలతో అభివృద్ధి పథంలో దూసుకపోయి ఈ నియోజకవర్గం రాష్ట్రంలోనే ఒక ముఖ్యమంత్రిని అందించిన నియోజకవర్గం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే పేరు గాంచింది.

కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నియోజకవర్గ పునర్విభజన ద్వారా రామాయంపేట నియోజకవర్గాన్ని తిరిగి నియోజకవర్గంగా పునరుద్ధరించాలని రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలకు మీ ద్వారా విన్నవించుకుంచున్నాము.

ఇట్లు
రామాయంపేట నియోజకవర్గ సాధన సమితి

# కొంతాన్‌పల్లి గ్రామంలో పూర్తయిన అభివృద్ధి పనులను ప్రారంభించిన ఆవుల రాజి రెడ్డి

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 25:**

శివ్వంపేట మండలం కొంతాన్‌పల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి నీ గ్రామ సర్పంచ్ విజయ వెంకట్రామిరెడ్డి,గ్రామ పాలకవర్గం,గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.గ్రామంలోని ప్రతి కాలనీలో నూతనంగా నిర్మించిన సి.సి. రోడ్లు పూర్తవడంతో వాటిని ఆవుల రాజిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కూడా చేపడతామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.అదనంగా గ్రామంలో డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరచడం,తాగునీటి సౌకర్యాలను విస్తరించడం,వీధి దీపాల ఏర్పాటు చేయడం వంటి పనులు చేపడతామని తెలిపారు.పల్లె ప్రగతి కార్యక్రమాల ద్వారా గ్రామంలో శుభ్రత,పచ్చదనం పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ సమస్యలను నాయకుడికి



వివరించగా,వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం గ్రామ అభివృద్ధికి కొత్త దిశను చూపుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పులిమామిడి నవీన్ గుప్తా, మాజీ జడ్పిటిసి లక్ష్మీకాంతరావు,దంతాన్‌పల్లి గ్రామ సర్పంచ్ మమత నర్సింలు,గుండ్లపల్లి గ్రామ సర్పంచ్ మమత నర్సింలు యాదవ్,ఉప సర్పంచ్ బొల్లారం కుమార్ ముదిరాజ్,వివిధ గ్రామాలఉపసర్పంచులు,వార్డుసభ్యులు,గ్రామప్రజలు,నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ,స్థానిక మంజీరా పాఠశాలలో యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుక



**ప్రజా జ్యోతి రామాయంపేట మార్చి 25,,**

స్థానిక మంజీరా పాఠశాలలో యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుక (పట్టభద్రుల ఉత్సవం) అత్యంత వైభవంగా జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎఫ్ ఆర్ వో విద్యాసాగర్ గారు డిప్యూటీ ఖీతీశీ శ్రీనివాస్ గారు పాల్గొన్నారు .చిన్నారి విద్యార్థులు పూర్వ ప్రాథమిక విద్యను పూర్తిచేసుకుని ప్రాథమిక విద్య ఒకటో తరగతిలోకి అడుగుపెట్టడం వారి జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయి అని పేర్కొన్నారు పిల్లల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడమే తమ పాఠశాల లక్ష్యమని ప్రిన్సిపల్ సురేష్ మాట్లాడుతూ తెలియజేయడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాన్ని పాఠశాలలో చేయడం దీనికి సహకరించడం చిన్నారులను చూస్తే చాలా ఉత్సాహంగా అనిపిస్తుందని ఎఫ్ ఆర్ వో గారు తెలియజేయడం జరిగింది. వాసవి మాట్లాడుతూ తరగతి గదిలో నేర్చుకున్న పాఠాలు చేసిన ప్రాజెక్టులు, ఆక్టివిటీలు ఫ్రెండ్స్ తో గడిపిన క్షణాలు పిల్లలందరూ రైమ్స్ రూపంలో నృత్యాల రూపంలో పాటల రూపంలో స్టేజి పైన ప్రదర్శించడం ఆరు సంవత్సరాల వయసులోనే అత్యద్భుతంగా నిర్భయంగా స్టేజి పైన ఉపన్యసించడం అనేది నిజంగా వారి యొక్క గొప్పతనమని చెప్పడం జరిగింది. వారి విజయానికి కారణం ఉపాధ్యాయులు వెన్నంటి ఉండి ప్రోత్సహించిన తల్లిదండ్రులు అని ఈ సందర్భంగా పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని మరియు గ్రాడ్యుయేషన్ అనేది కొత్త జీవితానికి ఆరంభంగా ప్రీ ప్రైమరీ నుంచి ప్రైమరీ లోకి అడుగుపెడుతూ నిరంతర అభ్యాసం (ఎశీత్‌ఱఅబశీబం నాఘ్మతీఅఱఅస్త్ర). మరియు నిజాయితీ సమయస్ఫూర్తి క్రమశిక్షణ ఎంత ఎత్తుకు ఎదిగినా క్రమశిక్షణతో నైతిక విలువలతో ముందుకెళ్లాలని సమాజానికి సేవ చేయడమే మా పాఠశాల ముఖ్య ఉద్దేశమని మా దగ్గరికి వచ్చే పిల్లలందరికీ ఈ నైతిక విలువలని నేర్పించడం ఎశీఎవ్ శీ శ్రీమ్ఘతీఅ +శ్ శీ ంవతీజవ సమాజానికి సేవ చేయాలని చదువుకున్న చదువు కేవలం ఉన్నతికి కాదు సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడేటటువంటి విధంగా ఉండాలని ఏ రంగంలో స్థిరపడిన ఆ రంగంలో అత్యుత్తమ స్థానానికి చేరుకోవాలని కోరుకుంటూ విజయాల ద్వారా మరింత గొప్పగా నిలబెట్టాలని ఆశిస్తూ ఈ సంస్థకు మీ విజయాలు మాకు ఆనందాన్నిస్తాయని మీ భవిష్యత్తు అద్భుతంగా ఉండాలని మీ కలలన్నీ నిజం కావాలని మనస్ఫూర్తిగా చిన్నారులను ఆశీర్వదిస్తున్నాను .చదువు చేదుగా ఉంటుంది కానీ అది ఇచ్చే ఫలాలు ఎప్పుడు తీయగా ఉంటుందని తెలియజేయడం జరిగింది. మాకు సహకరించినటువంటి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు, శ్రేయోభిలాషులకు, తల్లిదండ్రులకు, పత్రికా విలేకరులకు ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ కుమార్, కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవి, భావన, ప్రజ్ఞ ,శ్రీజ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ తల్లికి బోనాలు

**అల్లాదుర్గం మార్చి 25 (ప్రజాజ్యోతి):**

అల్లాదుర్గం.. మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో వెలిసిన పెద్దమ్మ తల్లి వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెద్దమ్మతల్లి దేవాలయ వార్షికోత్సవం పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. వందలాదిమంది మహిళా భక్తులు బోనాలు ఎత్తుకొని గ్రామ పురవీధుల గుండా అమ్మవారి నామస్మరణతో డప్పు వాయిద్యాలు, శివ సొత్తుల పూనకాలుతో పెద్దమ్మ తల్లి ఆలయానికి చేరుకొని ఐదు ప్రదక్షిణలు చేసి భక్తిశ్రద్ధలతో బోనాలు మొక్కులు. తీర్చుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వార్షికోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా





నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# తూప్రాన్‌లో పశువుల సంత వేలం వాయిదా

**మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి**




**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చి 25:**
తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి నిర్వహించాల్సిన పశువుల సంత వేలం ఈ రోజు రెండు సార్లు నిర్వహించినప్పటికీ ఆశించిన స్పందన రాలేదు. వేలంలో కేవలం ఒక సభ్యుడు మాత్రమే పాల్గొనడంతో అధికారులు వేలాన్ని వాయిదా వేయాలని నిర్ణయించారు.దీంతో వేలం ప్రక్రియను మళ్లీ మార్చి 30, 2026 సోమవారం ఉదయం 11:00 గంటలకు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి తెలిపారు.వేలంలో పాల్గొనదలచిన వారు తప్పనిసరిగా 50,000 డీడీ సమర్పించాల్సి ఉంటుందని సూచించారు.ఆసక్తి గల వ్యాపారులు, వ్యక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు.

# క్రమశిక్షణకు నిలయాలు శ్రీ సరస్వతి శిశు మందిరాలు

**విభాగ్ షైక్షనిక్ ప్రముఖ వెంకట్రామిరెడ్డి**






**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిః**
క్రమశిక్షణ. దేశభక్తి సంస్కృతి సాంప్రదాయాలతో కూడిన విద్యను శ్రీ సరస్వతి శిశు మందిరాలు అందిస్తున్నాయని సరస్వతి విద్యాపీఠం విభాగ్ షై క్షనిక్ ప్రముఖ వెంకట్రామిరెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం పెద్ద శంకరంపేట లోని శ్రీ సరస్వతి శిశు మందిర్లో నిర్వహించిన 45వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలల్లో సంస్కారంతోపాటు జాతీయ వాద విద్యను అందించడం జరుగుతుందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు పంచ పరివర్తన కార్యక్రమంలో భాగంగా కుటుంబం పర్యావరణం స్వదేశీ పౌర విధులు సామాజిక సమరసత అంశాలను పాటించాలన్నారు. అనంతరం పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ శిశు మందిరాలు సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలని అన్నారు. అనంతరం పలు పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రబంధ గారిని సభ్యులు జంగం రాఘవులు క్రాంతి కుమార్ పున్నయ్య బుగుడాల సాయిలు గాండ్ల సర్వేశ్వర్ ప్రకాశం ప్రధాన ఆచార్యులు లక్ష్మీనారాయణ జైహింద్ రెడ్డి శ్రీనివాస్ ఆచార్య బృందం పోషకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్కాపూర్‌లో ప్రకృతి వ్యవసాయానికి ప్రోత్సాహం

**-కషాయాల తయారీ కేంద్రానికి భూమి పూజ**

**-తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి, గ్రామ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్**



**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చ్ 25:**
తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా కీలక ముందడుగు పడింది. టి సి పి ఎల్, సి ఎస్ ఆర్ సహకారంతో వస్సన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జలోధారి ప్రాజెక్ట్‌లో భాగంగా కషాయాలు, ద్రావణాల తయారీ కేంద్రం ఏర్పాటు చేయనున్నారు.ఈ కేంద్ర నిర్మాణానికి గ్రామ పంచాయతీ స్థలాన్ని కేటాయించగా, డంపింగ్ యార్డ్ వద్ద భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి, గ్రామ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ పాల్గొని శుభారంభం చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఈ కేంద్రం ద్వారా రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంపొందడంతో పాటు, స్వయంగా కషాయాలు తయారు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఇది రైతులకు ఖర్చులు తగ్గించడంతో పాటు పర్యావరణానికి అనుకూలంగా ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా సర్వేయర్ కిషన్, తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఉపసర్పంచ్ స్వామి, వాసన్ ప్రాజెక్ట్ ప్రోగ్రామ్ మేనేజర్ సతీష్, కోఆర్డినేటర్లు వినయ్ కుమార్ తదితరులు, గ్రామ ప్రజలు మరియు రైతులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయిలో గీతా స్కూల్ విద్యార్థుల ప్రతిభ




**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చి 25:**
69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు లో ఈ నెల 7 నుంచి 9 వరకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలలో మెదక్ జిల్లా అండర్-14 జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచి తృతీయ స్థానం సాధించింది.ఈ జట్టులో గీతా స్కూల్‌కు చెందిన విద్యార్థులు యన్. మహిత్, యన్. నాగ శ్రీకర్ తమ ప్రతిభతో ప్రత్యేకంగా నిలిచారు.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ పి. రామాంజనేయులు, చైర్‌పర్సన్ పి. ఉష విద్యార్థులను అభినందిస్తూ రాష్ట్ర స్థాయిలో రాణించడం గర్వకారణమని తెలిపారు.ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్, వ్యాయామ ఉపాధ్యాయులు శైలెందర్, కరుణాకర్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# చేపల వేట విషాదం - చెరువులో పడి వ్యక్తి మృతి

**వెల్దుర్తి ప్రజాజ్యోతి మార్చి 25:**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం అందుగులపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది.చేపల వేటకు వెళ్లిన ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు చెరువులో పడి ప్రాణాలు కోల్పోయాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... అందుగులపల్లికి చెందిన గోపాల్ (40) మంగళవారం చేపలు పట్టేందుకు చెరువుకు వెళ్లాడు. ఈ సమయంలో అనుకోకుండా నీటిలో జారి పడడంతో మునిగి గల్లంతయ్యాడు.ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే స్పందించి గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు ప్రారంభించారు.కొంతసేపటి గాలింపు అనంతరం చెరువులో నుంచి గోపాల్ మృతదేహాన్ని వెలికి తీశారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న వెల్దుర్తి పోలీసులు ఘటనపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



# గురుకుల సీట్లు కైవసం చేసుకున్న తూప్రాన్ విద్యార్థులు

**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చ్ 25:**తూప్రాన్ మండలం రెడ్యానాయక్ తాండ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటారు.తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షలో ఈ పాఠశాల నుంచి హాజరైన నలుగురు విద్యార్థులు, నలుగురూ అర్హత సాధించడం విశేషం.ఎంపికైన వారిలోముగ్గురు తూప్రాన్ టోల్‌గేట్ గురుకుల పాఠశాలలో,ఒకరు దాతర్‌పల్లి రెసిడెన్షియల్ పాఠశాలలో సీట్లు సాధించారు.ఈ విజయానికి సాధన గురుకుల ఎంట్రన్స్ ఐటమ్ బ్యాంక్ మంచి మార్గదర్శకంగా నిలిచిందని ప్రధానోపాధ్యాయులు ఆర్ సుధాకర్ తెలిపారు.విద్యార్థుల విజయంపైమండల విద్యాధికారి డా పర్వతి సత్యనారాయణ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా నాణ్యమైన విద్య అందుతుందనే విషయాన్ని ఈ ఫలితం మరోసారి నిరూపించింది.



# భానుడి 'ప్రతాపం' ముందస్తుగానే మండుతున్న వేసవి

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):** 'మార్చి'లోనే సూర్యుడు మంటలు పుట్టిస్తున్నాడు. వేసవి కాలం పూర్తిస్థాయిలో ప్రవేశించకముందే నర్సాపూర్ గడ్డపై భానుడు నిప్పుల వర్షం కురిపిస్తున్నాడు. "ఇది కేవలం ఆరంభం మాత్రమే.. అసలైంది ముందుంది" అన్నట్లుగా గత కొన్ని రోజులుగా ఉష్ణోగ్రతలు అమాంతం పెరిగిపోయాయి. ఉదయం పది గంటలకే భానుడు తన విశ్వరూపాన్ని చూపిస్తుండటంతో పట్టణవాసులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నర్సాపూర్ అటవీ ప్రాంతం సమీపంలో ఉన్నప్పటికీ, ఈసారి వేడి తీవ్రత అసాధారణంగా ఉంది. మధ్యాహ్నం వేళల్లో ప్రధాన రహదారులు జనసంచారం లేక వెలవెలబోతున్నాయి. వడగాల్పుల ధాటికి ద్విచక్ర వాహన దారులు ముఖానికి రుమాలు కట్టుకోకుండా బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. మే నెలలో ఉండాల్సిన ఉష్ణోగ్రతలు ఇప్పుడే నమోదవుతుండటంతో జనం ఆందోళన చెందుతున్నారు. **శీతల పానీయాల వైపు పరుగులు:** ఎండ దెబ్బకు జనం చల్లని పానీయాల వైపు పరుగులు తీస్తున్నారు. పట్టణంలోని బస్టాండ్ పరిసరాల్లో కొబ్బరిబొండాలు, చెరుకు రసం, మజ్జిగ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. అయితే, ఎండ తీవ్రత వల్ల కూలీలు, భవన నిర్మాణ కార్మికులు మధ్యాహ్న సమయాల్లో పనులు చేయలేక ఆర్థికంగా నష్టపోతున్నారు. రాబోయే ఏప్రిల్, మే నెలలు తలుచుకుంటేనే సామాన్యుడి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.



# గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యం

**సర్పంచ్ నాయిని వెంకగౌడ్ ( గజినీ)**



**కొల్చారం (ప్రజాజ్యోతి):**
గ్రామ అభివృద్దే ప్రధానలక్ష్యమని సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ ( గజినీ) అన్నారు. బుధవారం అప్పాజీపల్లిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైనా 6 లక్షల ,50 వెలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు కొబ్బరికాయ కొట్టి సర్పంచ్ నాయిని వెంకగౌడ్ ( గజినీ) ప్రారంభించారు. ఈ సందర్భంగా మంజూరుకి సహకరించిన నర్సాపూర్ నియోజకవర్గం ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లకు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సీసీ రోడ్ లు గ్రామంలోని ప్రతి రోడ్ సీసీ రోడ్ గా మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ గా జిల్లాలోనే ఆదర్శ గ్రామముగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చలం నర్సింలు, వార్డ్ సభ్యులు సదాల నర్సింలు, మానేపల్లి సావిత్రి,కదూరి సుశీల, సదాల నర్సింలు, రామాంజం, పంచాయతీ సెక్రటరీ పణింద్ర కృష్ణ,పీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ డాది కృష్ణ ,సదాల నర్సింలు బాగాయల యాదయ్య, మానేపల్లి అశోక్ రెడ్డి యాదగిరి,సదాల శ్రీకాంత్, రాజబోయిన వీను, చింతల శివ ,తదితరులు ఉన్నారు.



# ఆహారం, ఆరోగ్యం, విద్యపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి

**-99 రోజుల ప్రణాళికలో భాగంగా హెల్త్ క్యాంప్ నిర్వహణ-మెస్ నాణ్యతపై కఠిన సూచనలు**

**-ఉచిత వైద్య పరీక్షలతో విద్యార్థినుల ఆరోగ్య సంరక్షణ-216 మంది విద్యార్థినులకు హెల్త్ చెకప్**





**వెల్దుర్తి ప్రజాజ్యోతి మార్చి 25:**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆకస్మికంగా సందర్శించి పలు అంశాలను పరిశీలించారు. పాఠశాలలో మెస్ నిర్వహణ, అల్పాహారం నాణ్యత, ఆహార పదార్థాల ప్రమాణాలను స్వయంగా తనిఖీ చేసి విద్యార్థులకు శుచిరుచికరమైన ఆహారం అందుతున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి విద్యా బోధన, వసతులు మరియు వారు ఎదుర్కొంటున్నసమస్యలపైవివరాలుఅడిగితెలుసుకున్నారు. పప్పుల ు, బియ్యం తదితర నిత్యావసర సరుకుల నాణ్యతను పరిశీలించి మరింత మెరుగైన ప్రమాణాలు పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. పాఠశాల పరిసరాల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 99 రోజుల ప్రత్యేక ప్రణాళికలో భాగంగా ఆర్‌బీఎస్‌కే హెల్త్ క్యాంప్ నిర్వహిస్తూ బాలికల గైనకాలజీ సమస్యలకు చికిత్స అందించడంతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. హెల్త్ క్యాంప్ ద్వారా చిన్నపాటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి ఉచిత వైద్య పరీక్షలు, మెరుగైన చికిత్సలు అందిస్తున్నామని పేర్కొన్నారు. డాక్టర్‌డి.సి. హెచ్‌ఎస్ శివదయాల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పౌష్టికాహార లోపం, ఐరన్, విటమిన్ లోపాలు, థైరాయిడ్, కంటి సమస్యలు, నెలసరి సమస్యలను గుర్తించి పూర్తి స్థాయి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 216 మంది విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# 03 నెలల నిత్యావసర వస్తువుల పంపిణీలో పారదర్శకత

**= జవాబుదారీతనం ఉండాలి -జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు**



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చ్ 25:**
బుధవారం కౌడిపల్లి మండలం లోని కొట్టాల, వెల్మకన్య గ్రామాల్లో చౌక ధరల దుకాణాలు ఆకస్మిక తనిఖీ చేశారు. మూడు నెలల రేషన్ పంపిణీలో పారదర్శకత జవాబుదారితనం అవసరమన్నారు. స్టాక్ పరిశీలించి లబ్ధిదారులతో సంభాషించారు. చౌక ధరల దుకాణాలు సమర్థవంతంగా పనిచేయాలని లబ్ధిదారులు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి నిత్యావసర వస్తువుల పంపిణీ జరగాలని ఆదేశించారు. లబ్ధిదారులు లేవనెత్తిన ఏవైనా సమస్యలు లేదా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. చౌక దుకాణాల పనితీరును పర్యవేక్షించడం, పిడీఎస్ ప్రయోజనాలు పారదర్శకంగా, సమర్థవంతంగా ఉద్దేశించిన లబ్ధిదారులకు చేరేలా చూడటం కోసం నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి నిత్యానంద్ , డిఎం సివిల్ సప్లై జగదీష్ ఎంపీడీవో శ్రీనివాస్ ఎమ్మార్వో తాసిల్దార్ ఆర్ ఐ తదితరులు పాల్గొన్నారు.




# అల్లాడుతున్న వానరం.. సజ్జలే శరణ్యం

**- భానుడి సెగలు వానరాల పాట్లు**





**నర్సాపూర్ (ప్రజాజ్యోతి) :**
వేసవి భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. నిప్పులు కురిపిస్తున్న ఎండకు జనం అల్లాడిపోతుంటే, నోరు లేని మూగజీవాలు నీడ కోసం నానా తంటాలు పడుతున్నాయి. ఈ క్రమంలో బుధవారం నర్సాపూర్ పట్టణ కేంద్రంలో మూగా జీవాల పట్ల అటు విస్మయాన్ని, ఇటు జాలిని కలిగించింది. పట్టణ కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ ఆవరణలో గల పశు సంవర్ధక శాఖ కార్యాలయం వద్ద బుధవారం మధ్యాహ్నం వానరాలు వినూత్న రీతిలో సేదతీరాయి. బయట ఎండ తీవ్రత ఊహించని స్థాయిలో ఉండటంతో, తాళలేకపోయిన కోతుల మంద కార్యాలయ భవనం బయటి సజ్జలను ఆశ్రయించాయి. సాధారణంగా చెట్ల కొమ్మలపై గెంతుతూ కనిపించే కోతులు, ఇలా వరుసగా భవనం గోడలకు అతుక్కుపోయి విశ్రాంతి తీసుకోవడం చూసి అటుగా వెళ్లేవారు ఆశ్చర్యపోయారు. "మానవులే ఎండకు తట్టుకోలేక ఏసీలు, కూలర్ల కింద దాక్కుంటుంటే.. ఈ మూగజీవాలు కాస్త చల్లదనం కోసం పడుతున్న పాట్లు చూస్తుంటే జాలి వేస్తోందని స్థానికులు, పర్యావరణ ప్రేమికులు అభిప్రాయపడ్డారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలు అపలేరు

- విద్యార్థుల న్యాయపరమైన డిమాండ్ ల సాధన కోసమే అసెంబ్లీ ముట్టడి
- ఎస్ఎఫ్ఐ తలపెట్టిన 'ఛలో అసెంబ్లీ' పై పోలీసుల నిర్బంధాన్ని ఖండిస్తున్నాం
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రోళ్ల మహేష్

**అందోలు, మార్చి25, (ప్రజా జ్యోతి):** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీసులు అక్రమ అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రోళ్ల మహేష్ పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికై కదలి వెళుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులను బుధవారం ఎక్కడికక్కడ నిర్బంధించారు. అక్రమ నిర్బంధాల్లో భాగంగా అందోలు నుండి బయలుదేరి వెలుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రోళ్ల మహేష్ ను జిల్లా పోలీసులు ఉదయం ఐదు గంటలకే నిర్బంధించారు. ఈ సందర్భంగా ఎర్రోళ్ల మహేష్ మీడియాతో మాట్లాడుతూ.. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు. విద్యార్థుల న్యాయపరమైన డిమాండ్ల కోసం జరుగుతున్న అసెంబ్లీ ముట్టడిని అడ్డుకునేందుకే అక్రమ నిర్బంధాలు చేస్తున్నారని ఆరోపించారు. విద్యారంగానికి నిధులు కేటాయిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్ర బడ్జెట్లో కనీసం 15 శాతం నిధులు విద్యారంగానికి కేటాయింపులు చేస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నెరవేరనప్పుడు శాంతియుత నిరసనలు తెలిపే హక్కు ప్రజలకు ఉంటుందని, దానిని ప్రభుత్వాలు అడ్డుకోవడం అమానుషమని అన్నారు. అసెంబ్లీ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పిడిగుద్దులు గుద్ది, బలవంతంగా అదుపులోకి తీసుకుని నగరంలోని పలు పోలీస్ స్టేషన్లకు తరలించడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడంగా అభివర్ణించారు. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు రోజురోజుకు తీవ్రమవుతున్నప్పటికీ ప్రభుత్వం వాటి పరిష్కారంపై చిత్తశుద్ధి చూపడం లేదని విమర్శించారు. విద్యార్థులు లేవనెత్తిన డిమాండ్లు పూర్తిగా న్యాయసమ్మతమైనవని, వాటిని పరిష్కరించాల్సింది పోయి ఉద్యమాలపై అణచివేత విధానం అవలంబించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న రూ.8,500 కోట్ల స్కాలర్షిప్లు లతో పాటు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర బడ్జెట్ను సవరించి విద్యారంగానికి కనీసం 20 శాతం కేటాయింపు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకులాలలో సుమారు 70శాతం అద్దె భవనాలలోనే నడుస్తున్నాయని, అద్దె భవనాలలో నడుస్తున్న గురుకులాలు, సంక్షేమ వసతిగృహాలు, కేజీబీవీలకు తక్షణమే స్వంత భవనాలు నిర్మించాలని కోరారు.



**ఏకపక్షంగా ఎన్ఈపి-2020 అమలును ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తుంది**

రాష్ట్రంలో ఏకపక్షంగా ఎన్ఈపి-2020 అమలు చేస్తామని రేవంత్ సర్కార్ ప్రకటించడాన్ని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రాష్ట్ర యూనివర్శిటీలలో ఎన్ఈపి-2020 అమలు నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. యూనివర్శిటీలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, నాన్-టీచింగ్ సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మెస్ ఛార్జీలు పెంచినప్పటికీ, వాటికి సంబంధించిన బిల్లులు రెగ్యులర్గా విడుదల చేయడం లేదని, వసతిగృహ విద్యార్థులకు ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అణగారిన వర్గాలకు చెందిన విద్యార్థులు చదువుతున్న ప్రైవేట్ విద్యాసంస్థల కోసం అమలు చేస్తున్న "బెస్ట్ అవైలబుల్ స్కీం" కింద ఉన్న రూ. 218 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. రాష్ట్రంలో జాతీయ విద్యావిధానం-2020 అమలు కాకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని, ఖమ్మం మరియు ఆదిలాబాద్ జిల్లా కేంద్రాలుగా జనరల్ యూనివర్శిటీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై దాడులు చేసి ఉద్యమాలను అణచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తే, రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతంగా ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేసారు.

# సేకరించిన భూముల్లో రహదారులు, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు


**నిమ్జ్, రెవెన్యూ, సర్వే, టీజీఐఐసీ అధికారులతో సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య సమీక్ష**

**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:సంగారెడ్డి, మార్చి 25:** జహీరాబాద్ నిమ్జ్ పరిధిలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూములను అనుసంధానిస్తూ మౌలిక సదుపాయాల ప్రణాళిక రూపొందించేందుకు సర్వే కీలకమని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. జిల్లాలోని టీజీఐఐసీ భూములు, అలాగే నిమ్జ్ / ఎన్ఐసీడీసీ పరిధిలోని భూముల అభివృద్ధి, సర్వే ప్రక్రియలపై జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, నిమ్జ్, టీజీఐఐసీ, సర్వే, రెవెన్యూ అధికారులతో కలిసి బుధవారం సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... పరిశ్రమల ఏర్పాటుకు లేఅవుట్ అభివృద్ధి కోసం త్వరిత గతిన సర్వే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. లేఅవుట్ ప్రకారం రహదారులు , ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సర్వే ప్రక్రియ ఎలాంటి ఆటంకాలు లేకుండా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేలా అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పరిశ్రమల స్థాపనకు ముందుగా అవసరమైన విద్యుత్, నీరు, రహదారులు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు అనుగుణంగా సర్వే నిర్వహించి సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు.



జహీరాబాద్ నిమ్జ్ పరిధిలో భూముల అనుసంధానం, మౌలిక వసతుల ప్రణాళిక రూపొందించడంలో సర్వే కీలకమని మరోసారి స్పష్టం చేశారు. సర్వే పనులు వేగవంతం చేసేందుకు రెవెన్యూ, సర్వే, పోలీస్ శాఖల సమన్వయంతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి కొలతలతో సర్వే పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా, సేకరించిన భూముల ప్రస్తుత స్థితి, పెండింగ్ సమస్యలు, భూ స్వాధీనం ప్రక్రియలో ఉన్న అంశాలను సమీక్షించారు. అడ్వాన్స్ పొజెషన్, భూముల బదిలీ అంశాలపై ప్రత్యేకంగా చర్చించి రిజిస్ట్రేషన్ ప్రక్రియలను వేగవంతం చేయాలని నిర్ణయించారు. పరిశ్రమల అభివృద్ధికి ఆటంకాలు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అడిషనల్ కలెక్టర్ మాధురి, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ విఠల్, జహీరాబాద్ ఆర్డీవో దేవుజా, నిమ్జ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్షి, తహసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

## ఎక్కడ పెట్రోల్, డీజిల్ కొరత లేదు, ఆందోళన వద్దు: సీఐ వెంకట్ రెడ్డి



**సిర్గాపూర్ మార్చ్ 25(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్/కంగ్టి/కల్హేర్ మండల పరిధిలోని ప్రజలకు సీఐ వెంకట్ రెడ్డి పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ...ఎక్కడ పెట్రోల్, డీజిల్ కొరత లేదు, సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్యపు ప్రచారం నమ్మి నిల్వ చేసుకోవద్దన్నారు. పెట్రోల్ బంక్ యజమానులకు ముందస్తు హెచ్చరిక వాహనాలలో మాత్రమే పెట్రోల్, డీజిల్ పోయ్యాలని, విడిగా డబ్బాలలో, బాటిల్లలో పోయ్యరాదని అన్నారు. ఎవరైనా అలా కాదని పోస్తే పోలీస్ వారికి తెలియ పరచాలని అన్నారు. వారి పై చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్యాస్ కొరత కూడా లేదు వినియోగ దారులు ఆన్లైన్ ద్వారా మాత్రమే బుక్ చేసుకుంటే మీ ఇంటి వద్దకే డెలివరీ చేయడం జరుగుతుందని, ఎక్కడైనా గ్యాస్ ను బ్లాక్ మార్కెట్ లో విక్రహిస్తే సమీప పోలీసు వారికి తెలియ పరుచాలని సీఐ వెంకట్ రెడ్డి అన్నారు.

# ఘనంగా జోగినాథ స్వామి రథ శిఖర స్థాపన

**చారిత్రక కట్టడం 'గౌని' మీదనుండి**
**రథానికి శిఖరాలను అమర్చడం ఆనవాయితీ**



**అందోలు, మార్చి25, (ప్రజాజ్యోతి):** అందోలు-జోగిపేట శ్రీ జోగినాథ స్వామి రథోత్సవంలో కీలక ఘట్టమైన రథ శిఖర స్థాపన బుధవారం ఘనంగా జరిగింది. శ్రీ జోగినాథ స్వామి ఆలయం వద్ద అర్చకులు మడుపతి బద్రప్ప, సిద్దేశ్వరప్ప లు రథ శిఖరం గుండ్లకు పూజా కార్యక్రమం నిర్వహించి గుండ్లను ఆలయం వద్ద నుండి ఊరేగింపుగా బయలుదేరి పబ్బతి హనుమాన్ దేవాలయం, పోచమ్మ గుడి మీదుగా గౌని చౌరస్తా వద్దకు తీసుకుని వెళ్ళి, చారిత్రక కట్టడం అయిన గౌని మీదనుండి రథానికి శిఖరాలు అమర్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కృష్ణా రెడ్డి, మాజీ ఎంపిపి రామా గౌడ్, రథోత్సవం కమిటీ సభ్యులు చింతల సురేష్, చాపల వెంకటేశం, పిట్ల లక్ష్మణ్, ప్రేమ్ కుమార్, పాండు రంగం, బేలూరు రవి, కోషికే రాజ శేఖర్, బంజ రవి, నర్ర నాగేష్, బాయికాడి శ్రీశైలం, చందూర్ నాగ రాజు, మేస్త్రి సంఘం సభ్యులతో పాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద భక్తుల కోసం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.

## మార్చి 28న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ

**జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్**

**పెద్దపల్లి**

పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ మార్చి 28న శనివారం రోజున ఉదయం 11 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్నామని,ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న గైనకాలజీ, ఆప్తామాలజిస్ట్, రేడియాలజీ,ఆర్థోపెడిషియన్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (ఎంబిబిఎస్) పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు మార్చి 28న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో

# పెట్రోల్ బంక్‌ల వద్ద బారులు తీరిన జనం

- జనాలు ఎగబడడంతో అందిన గాడికి దోచుకుంటున్న బంకర్లు
- పలు చోట్ల నో స్టాక్ బోర్డులు
- పుకార్లు నమ్మి సమయం వృథా చేసుకోవద్దని సూచించిన సి ఐ అనిల్ కుమార్





**అందోలు, మార్చి25, (ప్రజాజ్యోతి):**
పాశ్చాత్య, గల్ఫ్ దేశాల మధ్య నెలకొన్న యుద్ధం రోజురోజుకు తీవ్ర రూపం దాలుస్తుండడంతో యుద్ధ ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలపై పడుతోంది. యుద్ధభయాందోళనలతో ఇటీవల కాలంలో ఇండియాలో తీవ్ర స్థాయిలో పుకార్లు చెలరేగడం వంటి సంఘటనలతో భారత్ అందుకు అతీతం కాదనే వాదనలు వినిపిస్తున్నాయి. వారం క్రితం వరకు గ్యాస్ దొరకదు అంటూ చెలరేగిన పుకార్లు సద్దుమనగక ముందే రెండు రోజులుగా పెట్రోల్ దొరకదనే పుకార్లు దావానలంలా వ్యాపిస్తున్నాయి. దీంతో భవిష్యత్తు అవసరాలకు సరిపడా పెట్రోల్ దాచుకోవాలనే కోణంలో వాహనదారులు, ప్రజలు ముందస్తు చర్యలకు ఉపక్రమించడంతో పెట్రోల్ బంకుల వద్ద భారీ రద్దీ నెలకొంది.

**బంకర్లు చీట్ చేసినా పట్టించుకునే నాథుడే లేడు**

ఒక్కసారిగా జనం పెట్రోల్ బంకుల వద్ద విరుచుకుపడడంతో ఇదే అదనుగా భావించిన పెట్రోల్ బంకుల యాజమాన్యం, సిబ్బంది మూకుమ్మడి గా దోపిడీకి ఎగబడ్డారు. కొన్ని సందర్భాల్లో రీడింగ్ ఏకంగా 20 నుండి మొదలవడం. పెట్రోల్ నింపే గన్ ఆపివేసినా కొన్ని సెకండ్ల వరకు రీడింగ్ తిరగడం. వంటి సంఘటనలు వినియోగదారులు ఎదుర్కొంటున్నా ఇదేమిటి అని ప్రశ్నించే పరిస్థితి కూడా లేకపోవడం, తోటి వినియోగదారులే పదండి ముందుకు.. పదండి అంటూ.. తోసి వేయడంతో ఏదో జరుగుతోంది అని తెలిసినా చేసేదేమీ లేక నిరుత్సాహంగానే వినియోగదారులు వెనుదిరగాల్సి వస్తుంది.

**2 లీటర్ల పెట్రోలు కోసం రెండు గంటలు లైన్లో నిలుచున్నా..**

పెట్రోలు అయిపోతుందనే వార్తలు దావానలంలా వ్యాపించడంతో రేపటి అవసరం కోసం ఈరోజు సాయంత్రం వెళ్లి క్యూ లైన్ లో రెండు గంటలు నిలబడి రెండు లీటర్ల పెట్రోలు తెచ్చుకున్నట్లు వినియోగదారుడు రజినీకాంత్ తెలిపాడు. రేపు సంగారెడ్డి వెళ్లే పని ఉండడంతో తాము ఉంటున్న ప్రాంతంలో పెట్రోలు అయిపోతుంది దొరకదు అంటూ ప్రచారం జరుగుతుండటంతో నిజంగానే పెట్రోల్ దొరకదేమో అని బుధవారం సాయంత్రం బండిలో పెట్రోల్ కొట్టించడానికి బంకు వెళ్లగా భారీ లైన్ కనిపించింది. అయినా చేసేదేమీ లేక క్యూ లైన్ లో నిలబడి రెండు లీటర్ల పెట్రోల్ బండ్లో వేయించుకున్నట్లు వినియోగదారు రజినీకాంత్ తెలిపారు.

**అపోహలు నమ్మి హైరానా కావద్దు: సీఐ అనిల్ కుమార్**

అపోహలు నమ్మి ప్రజలు హైరానా కావద్దని నిజంగానే పెట్రోల్ దొరకదేమో అనే అనుమానంతో గంటల తరబడి పెట్రోల్ బంకుల వద్ద క్యూ లైన్లో నిలబడి తమ అమూల్యమైన సమయాన్ని వృథా చేసుకోవద్దని జోగిపేట సిఐ అనిల్ కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పెట్రోలు సప్లై కి సంబంధించి ఎలాంటి ఆటంకాలు లేవంటూ భారత ప్రభుత్వం, ఆయిల్ కంపెనీల యూనియన్ ల నుండి సంయుక్త ప్రకటన వెలువడిన సందర్భంగా ప్రజలు సమయమనం పాటించాలని కోరారు. ఒకేసారి బంకుల వద్ద ప్రజలు గుమి గూడిన కారణం చేత సిబ్బంది చేతివాటం చూయించే అవకాశం ఉంటుందని, దాని నివారించేందుకు ప్రజలు జాగరూకతతో ఉండాలని సూచించారు. కాగా అందోలులో పలు బంకుల వద్ద భారీ లైన్లు కనిపిస్తే.. మరికొన్ని బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు దర్శనం ఇచ్చాయి.

# సమన్వయంతో మున్సిపాలిటీ అభివృద్ధి చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**తొర్రూరు, మార్చి 25**

సమన్వయంతో మునిసిపాలిటీని అభివృద్ధి చేసుకోవాలని, దానికి ప్రభుత్వ పక్షాన సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.బుధవారం డివిజన్ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ శ్రావణ్ కుమార్ అధ్యక్షతన బడ్జెట్ సమావేశం నిర్వహించారు.ప్రత్యేక బడ్జెట్ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హాజరు కాగా కమిషనర్ వక్కల శ్యాంసుందర్ బడ్జెట్ వివరాలను చదివి వినిపించారు.ఆదాయ, వ్యయం వివరాలతో పాటు వివిధ పథకాల ద్వారా ఆదాయాన్ని ఆశిస్తూ ఈ ఆర్థిక సంవత్సరంలో రూపొందించిన బడ్జెట్లో ఆదాయం రూ.17.84 కోట్లు కాగా వ్యయం 17.83 కోట్లుగా ఆమోదం తెలిపారు. వివిధ పద్దులపై చర్చించి ఆదాయాన్ని సమకూర్చుకునే దిశగా చర్యలు తీసుకోవాలని సమావేశంలో సభ్యులు అభిప్రాయ పడ్డారు.2026-- 27 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.17.84 కోట్లతో ప్రతిపాదించిన బడ్జెట్ కు సభ్యులు ఆమోదం తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... బడ్జెట్ కు అనుగుణంగా నిధులు సమకూర్చుకొని ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలన్నారు.ప్రజలపై భారం పడకుండా ఆదాయాన్ని పెంచుకోవాలని సూచనలు చేశారు.మున్సిపల్ పట్టణ పరిధిలోని ప్రతి వార్డును అభివృద్ధి చేయాలని అందుకు ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలన్నారు, వార్డులలో అంతర్గత అభివృద్ధి పనులు సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, రోడ్డు విస్తరణ పనులు, పట్టణ ప్రకృతి వనాల అభివృద్ధి, చెట్లు నాటడం, పచ్చదనం, పరిశుభ్రత పాటించడం, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా షెడ్యూలు ప్రకారం కేటాయించిన అభివృద్ధి పనులు నిర్వహించాలన్నారు. తమ వార్డు పరిధిలో ఏం జరుగుతుందనే అంశాలను గమనిస్తూ ఉండాలని, యువతీ యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ సేవిస్తూ ఎవరైనా తారసపడితే సంబంధిత పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని తెలిపారు,ప్రతి పనిని నిర్వహించడానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం కౌన్సిల్ సమావేశం ఆమోదం తీసుకొని పనులను ప్రారంభించాలని, పట్టణంలో ఎప్పటికప్పుడు ఉదయమే శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తమ యొక్క పన్నులను చెల్లించాలని, తద్వారా పట్టణ అభివృద్ధికి తమ

## రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షుడిగా శంకర్.ప్రధాన కార్యదర్శిగా విజయ ఏకగ్రీవంగా ఎన్నిక





**కరీంనగర్**

రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ కరీంనగర్ జిల్లా సర్వసభ్య సమావేశం కరీంనగర్ నగరంలోని గణేష్ నగర్ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చింతకుంట జగదీష్, ములుకనూరి శంకర్ హాజరు కావడం జరిగింది. సమావేశం అనంతరం రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ నూతన కమిటీని ఎన్నుకున్నారు.కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా కొడముంజ శంకర్. ప్రధాన కార్యదర్శిగా రాళ్లబండి విజయ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు జగదీష్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల పండితుల యొక్క కళ అప్గ్రేడేషన్ కళను సంఘ పక్షాన సాధించినందుకు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులుగా కొడముంజ శంకర్.ప్రధాన కార్యదర్శిగా రాళ్లబండి విజయ లు మాట్లాడుతూ మమ్మల్ని ఎన్నుకున్న కరీంనగర్ జిల్లా భాషోపాధ్యాయులందరికీ మరియు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలుపుతూ, మాకు ఈ జిల్లా బాధ్యతలు ఇచ్చినందుకు రెట్టింపు ఉత్సాహంతో సంఘం లో పనిచేస్తామని హామీ ఇస్తున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు మడుపు నివాసరెడ్డి కోశాధికారి కొడముంజ సుజాత రాజయ్య మంజుల రమేశ్ తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి..

**గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**వార్డు కౌన్సిలర్ తూము మధు**

**వేములవాడ**



అంగన్వాడి సెంటర్లలో అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని 14వ వార్డు కౌన్సిలర్ తూము మధు ప్రజలను కోరారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న శిశు సంక్షేమ అభినయ్ కార్యక్రమాన్ని వేములవాడ మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో బుధవారం ఘనంగా నిర్వహించారు. 14వ వార్డులోని అంగన్వాడీ బడి లో పిల్లల వారోత్సవాల సందర్భంగా ప్రతి నెల గర్భిణీ స్త్రీ లకు శ్రీమంతం, చిన్న పిల్లలకూ అన్న ప్రాసన చేశారు. పుట్టిన ప్రతి శిశు రెండు సంవత్సరాలు ప్రతి రోజూ 16 కోడిగుడ్ల తో పాటు పౌష్టికాహారం అందజేస్తున్నారు. 3 సంవత్సరాల నుండి 5 సంవత్సరాల వరకు అంగన్వాడీ వచ్చి ప్రతి రోజు ఒక కూర అన్నము ఒక ఎగ్ తిని వెళ్ళాల నీ సూచించారు. ప్రతి నెల వాతావరానికి పరిస్థులకు అనుగుణంగా పిల్లలకు గర్భిణీ స్త్రీ లకు పోష్టికాహారం అందిస్తున్నారు. 14 వార్డులో 95 మంది పిల్లలు ఉన్నట్లు అంగన్వాడీ ఇంచార్జ్ తెలిపారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని చెప్పడం జరిగింది మరి ఈ కాయక్రమంలో వార్డు అధికారి పరుశురాం, అంగన్వాడీ టీచర్ శారదా, మహిళలు గర్భిణీ స్త్రీలు పిల్లలు పాల్గొన్నారు.